క్లుప్తంగా

సంస్కృతి, సంప్రదాయాలతో ముందుకు సాగాలి



పూజలు చేస్తున్న జీసీడీవో మెస్రం ఛాయ

నేరడిగొండ: విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలతో ముందుకు సాగాలని జీసీడీవో మెస్రం ఛాయ అన్నారు. సోమవారం మండలంలోని లఖంపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించారు. నాగుల పంచమి సందర్భంగా విద్యార్థినులతో కలిసి పూజలు చేశారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని గురించి ఏఎస్ఎంను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ తరగతులు, విద్యార్థినుల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు గంగాసింగ్, పీఎస్ హెచ్‌ఎం ఉత్తమ్, తదితరులు ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయం సందర్శన

నేరడిగొండ: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సోమవారం అడిషనల్ కలెక్టర్ ఖుష్బు గుప్తా సందర్శించారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. సర్వీస్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సీనియారిటీ జాబితాను పరిశీలించారు. ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభన పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతించారు. కలెక్టర్ వెంట డీపీవో శ్రీనివాస్, డీఎల్పీవో ధర్మరాణి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఆదరించండి



మాట్లాడుతున్న మహారాష్ట్ర ఎమ్మెల్యే

బజార్‌హత్నూర్: రానున్న ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని మహారాష్ట్ర ఘడ్చిరోలి జిల్లా ఆర్మూలి నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణా ఘజబె కోరారు. సోమవారం అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా బజార్‌హత్నూర్ మండలంలోని మడగూడలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదే మానాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆమెటి, చాకటి దశరథ్, ఇచోడ జెడ్పీటీసీ సుభాష్ పాటిల్, బత్తిని సుధాకర్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాధర్నాలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యాయులు

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో టీపీయూఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునిల్ కుమార్, వలభోజు గోపికృష్ణ, నారాయణ, యాదవ్‌రావు, మనోజ్ రెడ్డి, దత్తాత్రి, సురేష్, ధర్మేందర్, శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

కైలాస్‌నగర్: దివంగత కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి చిలుకూరి రాంచంద్రారెడ్డి మరణించి నెల రోజులు గడిచిన సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం సోమవారం పార్టీ నాయకులు రిమ్స్‌లో పండ్లు పంపిణీ చేశారు. సీఆర్ఆర్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఆయన సోదరుడు సి. లక్ష్మారెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు అంబకంటి అశోక్, కిసాన్ సెల్ జనరల్ సెక్రెటరీ బొరంచు శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, అమృత్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులను మించిన దైవం లేదు

ఇచ్చోడ: తల్లిదండ్రులను మించిన దైవం లేదని, వారిని గౌరవించాలని వైష్ణవ్ సదన్ పీఠాధిపతి నారాయన్ మహారాజ్ అన్నారు. సోమవారం ముఖరా(కె)లో నిర్వహించిన సత్‌సంగ్‌లో పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యత పెంపొందించుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: లెక్చరర్లు వృత్తినైపుణ్యత పెంపొందించుకోవాలని ప్రభుత్వ సంజయ్‌గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ భరద్వాజ అన్నారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, బ్రెయినోవిజన్ సొల్యూషన్ ఇండియా ఆధ్వర్యంలో ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అనే అంశంపై ఈనెల 21 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో లెక్చరర్ల వృత్తి నైపుణ్యత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఓడీలు రాజ్‌కుమార్, వీరస్వామి, రాజన్న, సుజయ్, యశస్వి, క్రాంతికుమార్, జ్యోస్నరాణి, నీల్‌కమల్, హేమలత, సంగీత, సుధాకర్, కుమారస్వామి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

ఆదిలాబాద్ జిల్లాలో ఆధ్యాత్మికత సంతరించుకుంది. శ్రావణ సోమవారంతో పాటు నాగుల పంచమి పర్వదినం సైతం ఒకే రోజు రావడంతో భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు. నాగుల పంచమిని పురస్కరించుకొని పుట్టలో పాలు పోసి తమను దీవించాలని నాగదేవతను వేడుకున్నారు. శివాలయాల్లో ఉదయం నుంచి భక్తుల తాకిడి నెలకొంది. దీంతో దేవాలయాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఉట్నూర్‌రూరల్: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు



నార్నూర్: నత్యం చేస్తున్న లభాన్‌లు



ఆదిలాబాద్: గాంధీ పార్కులో భక్తుల సందడి



ఆదిలాబాద్: శివాలయం వద్ద భక్తుల క్యూ



బోథ్: పుట్టలో పాలు పోస్తున్న మహిళలు



తాంసి: పిప్పల్‌కోటిలో..

దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి



దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌టౌన్: దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. టీటీడీ కల్యాణ మండపంలో విద్య శాఖ, సమగ్ర శిక్షా, భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకల్యం ఉందని బాధపడకుండా అన్నిరంగాల్లో రాణించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. 255 మందికి 387 రకాల ఉపకరణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, సెక్టోరియల్ అధికారులు సుజత్ ఖాన్, నారాయణ పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం

ఆదిలాబాద్‌టౌన్: రోగుల సహాయకుల ఆకలి తీర్చేలా సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో రిమ్స్ ఆవరణలో నిత్యాన్నదానం కొనసాగించడం అభినందనీయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రోగి సహాయకులకు ట్రస్టు తరపున అన్నదానం చేశారు. కార్యక్రమంలో బాలూరి గోవర్ధన్ రెడ్డి, విజయ్‌బాబు, ట్రస్టు సభ్యులు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న రాంకిషన్ నాయక్

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని మాజీ పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జాదవ్ రాంకిషన్‌నాయక్ కోరారు. సోమవారం ప్రెస్‌భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. వంద పడకల ఆసుపత్రిని ఆధునికరించాలని డిమాండ్ చేశారు. సదర్‌మాట్ ప్రాజెక్టు నిర్మాణాన్ని రీ డిజైన్ చేసి, ఆయకట్టు ప్రాంతాలకు సాగు నీరు అందించాలన్నారు. కడెం ప్రాజెక్టులో పూడిక నిండిపోవడంతో నీరు వృథా అవుతుందన్నారు. ఈనెల 23న హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు జాదవ్ గోపాల్‌రావు, నైతం గజానంద్, నరహరి రాథోడ్, మడావి లక్ష్మికాంతం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



మాట్లాడుతున్న మౌనిక

నేరడిగొండ: పరిసరాల పరిశుభ్రతపై గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్‌హెచ్ మౌనిక అవగాహన కల్పించారు. సోమవారం వడూర్‌లో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పాత టైర్లు, కొబ్బరి బోండాలు, డ్రెయినేజీల్లో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ఫయ్యాజ్, ఆశ కార్యకర్త పుష్ప, ఆయిటి రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచారం

సర్వసభ్య సమావేశం వాయిదా

జైనథ్: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే హాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో గజానన్ రావ్ తెలిపారు.

గుండెపోటుతో పశువుల కాపరి మృతి

తాంసి: పశువులను పశుగ్రాసం కోసం అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి సమయంలో గుండెపోటుకు గురై పశువుల కాపరి మృతి చెందిన ఘటన తాంసి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తాంసి గ్రామానికి చెందిన మల్లేష్ (55) సోమవారం పశువులను అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. రైతులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

ఆరోగ్య కేంద్రం సేవలు అభినందనీయం

ఇచ్చోడ: ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. సోమవారం వైద్యాధికారి, సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో ఏడుగురు గర్భిణులకు సాధారణ కాన్పు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రిని సందర్శించి మాట్లాడారు. ఆరోగ్య కేంద్రాల ద్వారా నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయసారథి, వైద్యాధికారులు సాగర్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగింత

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణానికి చెందిన దావుల గంగయ్య గతనెల 18న రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వెళ్లగా ఫోన్ కనిపించకుండా పోయింది. దీంతో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొన్నారు. సోమవారం టూటౌన్ సీఐ అశోక్ బాధితుడికి ఫోన్ అందజేశారు.

వికలాంగుల పాఠశాల ఏర్పాటు చేయాలి

కైలాస్‌నగర్: జిల్లాలో బధిర దివ్యాంగులకు 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యనందించేలా ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయాలని హ్యాండ్‌కాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు కోరారు. సోమవారం ఎమ్మెల్యే జోగు రామన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఇమ్రాన్, ఫైసల్ అహ్మద్, ఊశన్న, సయ్యద్ సాజీద్, అష్రఫ్ ఖాన్ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన

నార్నూర్: సీనియర్ సిటిజన్‌లకు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారు తప్పనిసరిగా ఫారమ్ 6 ద్వారా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 21 నుంచి 28 వరకు నమోదుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డీటీ అమృత్‌లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ సామగ్రి అందజేత

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఫకీర్‌గుట్ట కాలనీలో నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ నాయక్ ఆధ్వర్యంలో మూడో బ్యాచ్ ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభమైంది. అభ్యర్థులకు నాక్ సంస్థ ప్రభుత్వం నుంచి అందించే శిక్షణ సామగ్రిని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్ చేతుల మీదుగా అందచేశారు. మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అంజత్ ఖాన్, శిక్షకులు నిక్కత్, మహిళలు పాల్గొన్నారు.

'లంబాడాలు ఐక్యంగా ఉండాలి'

బేల: లంబాడాలు ఐక్యంగా ఉండాలని మండల లంబాడా సేవా సంఘం అధ్యక్షుడు రాథోడ్ గణపత్ కోరారు. సోమవారం మండలంలోని సైద్‌పూర్ గ్రామంలో ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో లంబాడాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో మేధావులు, నాయకులు, ఉద్యోగులు, యువకులు సమన్వయంగా ఉండి జాతికి అండగా నిలవాలన్నారు. సంఘటితంగా ఉండి, వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. సమావేశంలో రాథోడ్ రోహిదాస్, శ్యాంరావు, చరణ్ పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: బేల మండలంలోని భవానీగూడకు చెందిన కొడప జీవన్‌ను హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు దుర్వ నగేశ్ డిమాండ్ చేశారు. సోమవారం రిమ్స్ మార్చురీలో మృతదేహాన్ని పరిశీలించి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జీవన్‌పై బోరిగామా గ్రామానికి చెందిన పలువురు కర్రలతో, రాళ్లతో దాడి చేసి హత్య చేశారని ఆరోపించారు. ఆయన వెంట పర్ధాన్ సమాజ్ నేతలు సిడాం పురుషోత్తం, ఆత్రం అఖిల్, దిలీప్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

'మంత్రిపై కేసు నమోదు చేయాలి'



మాట్లాడుతున్న బానోత్ రామారావు

ఉట్నూర్‌రూరల్: భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ బాబుపై దాడి చేసిన రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ యాదవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదిలాబాద్ జిల్లా లంబాడా జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామారావు, ఉపాధ్యక్షుడు రాథోడ్ శేషరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో రాజేశ్ బాబు గల్ల పట్టుకొని వెనక్కి లాగిన శ్రీనివాస్ యాదవ్‌పై టీఆర్ఎస్ అధిష్టానం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పవార్ దేవిదాస్, నేతావత్ రాందాస్, జాదవ్ చంద్రకాంత్, రాథోడ్ ధన్‌లాల్, రాథోడ్ బిఠల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల టికెట్ సంబురాలు



నేరడిగొండ: అనిల్‌జాదవ్ ఇంటి వద్ద సందడి



ఇచ్చోడ: సంబురాలు జరుపుకుంటున్న నాయకులు



బోథ్‌లో..

బోథ్: బోథ్ బీఆర్ఎస్ టికెట్ నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్‌కు కేటాయించడంతో ఆయన అభిమానులు సోమవారం సంబురాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చారు. పొచ్చెర గ్రామంలో స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వినయ్, బాపురెడ్డి, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్‌కు సోమవారం సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీంతో అనిల్ జాదవ్ అభిమానులు భారీగా మండల కేంద్రంలోని ఆయన ఇంటి వద్దకు చేరుకొని సంబురాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. భారీ మెజార్టీతో గెలిపిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్‌లో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, శ్రీకాంత్‌రెడ్డి, లోక శిరీష్‌రెడ్డి, అజీం, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాంసి: తాంసి, భీంపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి అనిల్ జాదవ్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్, మండల నాయకులు షేక్ అఫ్రోజ్, భోజన్న యాదవ్, నితిన్, అనిల్, యెల్మ రజనీకాంత్ రెడ్డి, కృష్ణ, గోవర్ధన్, కల్యాణ్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

తలమడుగు: బీఆర్ఎస్ బోథ్ నియోజవర్గ అభ్యర్థిగా అనిల్ జాదవ్‌ని ప్రకటించడంతో మండలంలోని బీఆర్ఎస్ సంబురాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, సంజీవ్‌రెడ్డి, సునీత రెడ్డి, కరుణాకర్, పోచ్చన్న పాల్గొన్నారు.

సిరికొండ: బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేరడిగొండ జెడ్పీటీసీ జాదవ్ అనిల్‌ను, ఖానాపూర్ అభ్యర్థిగా రాథోడ్ జాన్సన్ నాయక్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. సిరికొండ మండంలో టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు.

జాన్సన్ నాయక్ అభిమానుల సంబురాలు



ఇంద్రవెల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జాన్సన్ నాయక్‌కు టికెట్ కేటాయిస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీంతో సోమవారం ఆయన మద్దతుదారులు సంబురాలు జరుపుకున్నారు. ఉట్నూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు.

ఇంద్రవెల్లి: ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా జాన్సన్‌నాయక్‌కు ప్రకటించడంతో సోమవారం ఆయన వర్గం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఇంద్రవెల్లి నుంచి ముత్నూర్ వరకు ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మీర్జా జిలానిబేగ్, మహ్మద్ మసుద్, గణేష్ తహారే, జాదవ్ లక్కన్, ఆరెల్లి రాందాస్, పద్వాల్ గోపాల్‌షింగ్, మీర్జా ఇర్షద్, మోహన్‌నాయక్, రాథోడ్ పర్శురాంనాయక్, సత్యానంద్, తదితరులు పాల్గొన్నారు.

కోవ లక్ష్మి అభిమానులు

నార్నూర్: ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవ లక్ష్మిని అధిష్టానం ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద సంబురాలు జరుపుకున్నారు. పార్టీ అధ్యక్షుడు మెస్రం హన్మంతరావు మాట్లాడుతూ.. కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలుపించుకుంటామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఫెరోజ్‌ఖాన్, మండల కార్యదర్శి సయ్యద్‌ఖాశీం, షేక్ దాదే అలీ, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ అనిత

ఆదిలాబాద్‌టౌన్: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రణయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్‌పై కళాశాల ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు లైసెన్స్ కలిగి ఉన్నప్పుడే వాహనాలు నడిపాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్ రావు, చంద్రకాంత్, స్వప్న, రేఖ, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై బీజేవైఎం నిరసన



నిరసన తెలుపుతున్న బీజేవైఎం నాయకులు

ఆదిలాబాద్: పలువురు పోలీసులు రజాకార్ల రాజ్యాంగాన్ని అవలంభిస్తున్నారని బీజేవైఎం నాయకులు రాళ్ల బండి మహేందర్ ఆరోపించారు. బీజేపీ నాయకులపై పోలీసులు దాడి చేశారంటూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొందరు పోలీసులు బీజేపీ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అటువంటి పోలీస్ అధికారులు తీరును మార్చుకోవాలని హితవు పలికారు. రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానంద్, పాయల్ శరత్, రాకేశ్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

తలమడుగు: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి దూద్‌రామ్ రాథోడ్, సర్పంచ్ మహేందర్ యాదవ్ అన్నారు. మండలంలోని సుంకిడి గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. పోషకులు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గౌరమ్మ వెంకన్న యాదవ్, విజయ్, స్వామి, గంగన్న, ఉషన్న పాల్గొన్నారు.

బంజారా తీజ్ సీడీ ఆవిష్కరణ

ఉట్నూర్‌రూరల్: లంబాడా బంజారాల తీజ్ సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి రచించిన బంజారా తీజ్ సాంప్రదాయ గీతాన్ని సోమవారం ఉట్నూర్ ప్రెస్‌భవన్‌లో ఆవిష్కరించారు. బంజారా రచయితల వేదిక ఆధ్వర్యంలో ఎంపీటీసీ జాదవ్ గోపాలరావు విడుదల చేశారు. వేదిక ఉపాధ్యక్షుడు బంకట్ లాల్ మాట్లాడుతూ.. బంజారా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతామన్నారు. కార్యక్రమంలో గేయ రచయిత ఇందల్‌సింగ్ రాథోడ్ నందిని, బానోత్ రవీందర్, నరహరి, ధరంసింగ్, సేవాసింగ్, శ్రావణ్ రాథోడ్, వినోద్‌కుమార్, మురళీ పాల్గొన్నారు.